

# అల్లరి

## చెప్పుకోండి

- ముఖం లేదు
గానీ బొట్టు పెట్టుకుంటుంది?
**- గడప**
- నల్ల స్తంభం పైన నలుగురు
దొంగలు?
**- లవంగం**
- ఉన్న చోటే ఉంటుంది.
వేళాపాళా చెబుతుంది?
**- గోడ గడియారం**

## పెద్దల మాట



నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు. కానీ ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.

**- గౌతమ బుద్ధుడు**

## రంగులేయండి

**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**




**గిది గూడ..** మన నస్రుద్దీన్ మియా కతనే సుల్లా! మొగులు మీద ఎగిరే పచ్చుల్ని జూసి.. 'ఎట్లనన్న నా గాడిదకి ఎగురుడు నేర్పాలే!' అనుకున్నడు నస్రుద్దీన్. ఆ దినాంకెల్లి రోజు పొద్దుగాల, మాపటీలి గాడిద మీదికెక్కి.. ''నువ్వు వట్టి దానివి గాదు! నస్రుద్దీన్ గాడిదివి.. నువ్వు తల్సుకుంటే.. మొగులు మీదికి ఎగుర్తవు!'' అనుకుంట దాని శెవులల్ల జెప్పిందే జెప్పవట్టిండు. గాడిద గూడ.. ఇన్నది ఇన్నట్టే శెవులను ఊపవట్టింది. అట్ల యాడాది పొద్దు దాన్ని తయారుజేశిండు. ఒక్కరోజు పొద్దుగాల.. గాడిదితోని మొగులు మీదికి ఎగురుకుంట వోతున్ననని వెలాన్ ఏశిండు. ఈని ఇచ్చంత్రం జూద్దామని సోపతి గాళ్లందరూ కొండ మీదికచ్చిండ్లు. గాడిద మీద కూసొని, కొండ కొనకు వోయి.. ''ఎగురు ఎగురు!'' అంట గాడిదని ఒక్క తన్ను తన్నిండు. అది ఉరుక్కుంట వోయి ఢామ్మని మీదినుంచి కిందికి దుంకింది. పెద్ద కొండనాయె.. మీదికెల్లి కిందికి వడేటాళ్లకు పిడాత జీవునం ఇడిశింది గాడిద. నస్రుద్దీన్ లేశి బట్టలు దులుపుకొంట.. ''అరే! గాడిద సచ్చిపేయింది. నాదే తప్పు! నేను గాడిదకి ఎట్ల ఎగురాల్నో నేర్పిన గానీ, ఎట్ల దిగాల్నో నేర్పలే! ఇంకో దానికన్నా నేర్పాలే!'' అంట కుంటు కుంట.. ఇంటి తొవ్వ వట్టిండు.

# ఎగిరే గాడిది

... పత్తిపాక మోహన్




## మీకు తెలుసా?



**పుట్టినరోజులు,** పెళ్లిరోజుల సందర్భంగా బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం మనుషుల్లో మామూలే. అయితే, అంటార్కిటికాలో ఉండే మగ పెంగ్విన్‌లు కూడా ఇలా బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటాయి. తమ భాగస్వామి కోసం గులకరాళ్లను ఏరి గిఫ్ట్‌గా ఇస్తాయి. వాటిని స్వీకరించిన ఆడ పెంగ్విన్‌లు.. ఆ రాళ్లతో గూడు కట్టుకుంటాయి కూడా!

## అమర్చండి



A R S I H D

□□□□□□

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## టంగ్ ట్విస్టర్స్

Fred fed Ted bread,
and Ted fed Fred
bread

## పద్యం - భావం

**ముష్టి వేపచెట్టు మొదలుగా బ్రజలకు**
**పరగ మూలికలకు పనికివచ్చు**
**నిర్దయుండు ఖలుడు నీచుడెందులకగు?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** విషవృక్షంగా పేరుగాంచిన ముష్టి.. ఎంతోచేదుగా ఉండే వేప చెట్టు కూడా ఔషధ రూపంలో ఈ లోకానికి ఉపయోగపడతాయి. కానీ, దుర్మార్గుడు సంఘానికి ఏ విధంగానూ ఉపయోగపడడు. అంతేకాదు హాని కూడా తలపెడతాడు.